# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




కేజ్రీకి మరోసారి ఈడీ సమన్లు

21న విచారణకు రావాలని పిలుపు

> 7



సర్వాయి పాపన్నపై పోస్టల్ స్టాంప్

ఇటీవలే విడుదల చేసిన తపాలాశాఖ

> 8


మంగళవారం TUESDAY 19.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 194 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

మంగళవారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 5-46. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి పగలు 1-07 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 12-02 వరకు. వర్జ్యం: ఉదయం 7-25 నుంచి ఉదయం 8-56 వరకు. రాహుకాలం: పగలు 2-58 నుంచి సాయంత్రం 4-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-53 నుంచి ఉదయం 9-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-55 నుంచి రాత్రి 11-47 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-28 నుంచి రాత్రి 5-59 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రైతుబంధు రూపాయే!



- పలువురి ఖాతాల్లో రూ.1 చొప్పున జమ
- కొందరు రైతులకు రూ.62 మాత్రమే
- మెసేజ్ చూసుకొని రైతుల విస్మయం
- గందరగోళంగా పెట్టుబడి సాయం > 2

## దళితబంధు రాకపాయె!

- మంజూరైన యూనిట్లకు గ్రౌండింగ్ ఏది?
- నల్లగొండలో రోడ్డెక్కిన పథకం లబ్ధిదారులు
- కలెక్టరేట్ వద్ద ప్రొసీడింగ్ కాపీలతో నిరసన > 2
- పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్

## ధాన్యానికి ధర దక్కదాయె!

- కొనుగోలు కేంద్రాల్లేక ప్రైవేటుకు రైతులు
- మార్కెట్లో క్వింటాలుకు రూ.400 తక్కువ
- కేసముద్రం మార్కెట్లో రైతుల ఆందోళన
- రీటెండర్లపై అధికారుల హామీతో విరమణ

కేసముద్రం, డిసెంబర్18: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ రైతుల ఆందోళనలతో అట్టుడికింది. వ్యాపారులు ధాన్యం ధరను తగ్గించారంటూ రైతులు ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం 43 వేల బస్తాల ధాన్యం విక్రయానికి వచ్చింది. జైశ్రీరాం > 2వ పేజీలో



సోమవారం కేసముద్రం మార్కెట్‌యార్డులో ధాన్యం ధరపై ఆందోళనకు దిగిన రైతులు

## 6 గ్యారెంటీలకు 28 నుంచి దరఖాస్తులు

- గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక
- పథకాల అమలు తేదీపై అసెంబ్లీలో సీఎం ప్రకటన
- సంక్రాంతి తర్వాత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల ఖరారు
- లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌చార్జీలుగా మంత్రులు
- మెదక్‌లో పోటీ చేయాలని సోనియాకు ఆహ్వానం
- ఆర్థిక, నీటిపారుదల, విద్యుత్తు, మిషన్ భగీరథపై త్వరలో శ్వేతపత్రం .. కొత్తగా హౌసింగ్ శాఖ
- పీఏసీ నిర్ణయాలను వెల్లడించిన షబ్బీర్ అలీ > 2
- హాజరైన మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్, మంత్రులు



## మాజీ ఎమ్మెల్యే గువ్వలపై దౌర్జన్యం

- దైవకార్యానికి వెళ్తుండగా పోలీసుల అడ్డగింత
- 2 గంటలపాటు పీఎస్‌లోనే..
- ఠాణా ఎదుట బీఆర్‌ఎస్ శ్రేణుల బైఠాయింపు
- పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట > 4
- హైదరాబాద్‌కు గువ్వల



## స్టాఫ్‌నర్స్ పరీక్ష ఫలితాలు విడుదల

- 7094 పోస్టులకు ఆగస్టులో రాత పరీక్ష
- రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్లో ఫలితాలు > 9
- అభ్యర్థుల పాయింట్లపై అభ్యంతరాల స్వీకరణ



## దావూద్‌పై విష ప్రయోగం? > 7

- మరణించినట్టు వార్తలు..
- ఖండించిన చోటా షకీల్

## హైదరాబాద్‌లో 'యారీ' సవారీ

- త్వరలో ఎంట్రీ ఇవ్వనున్న రైడ్ బుకింగ్ యాప్
- ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల భాగస్వామ్యంతో సేవలు > 12



## సీటీస్కాన్‌తో బ్లడ్ క్యాన్సర్ ముప్పు > 7

పాంప్యూ ఫాబ్రా యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹74

Ex Farm Live Bird kg 95 | Dressed with Skin kg 170

Retail Live Bird kg 117 | Skin Less kg 193

Conditions Apply

Issued in the interest of consumers




# దొంగ రాత్రి సీమ లిఫ్ట్!

### ఏపీ బరితెగింపు
### ఎన్జీటీ ఆదేశాలు బేఖాతర్

*ఇటీవల నాగార్జునసాగర్‌పై అధికారులపై దౌర్జన్యానికి దిగిన ఏపీ.. మరోసారి బరితెగించింది. ఎన్నికల హడావుడి, ప్రభుత్వ ఏర్పాటు వంటి వాటిలో తెలంగాణ నిమగ్నమై ఉండగా, రాయలసీమ లిఫ్ట్ పనులను దొడ్డిదారిన చేపట్టింది.*

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తర్వాతే కొత్త ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 3 టీఎంసీలు లిఫ్ట్ చేసే రాయలసీమ ఎత్తిపోతలను, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ విస్తరణ పనులను చేపట్టింది. అర్ధరాత్రి వేళ ఫ్లడ్‌లైట్ల వెలుగులో ప్రాజెక్టు పనులను వేగంగా నిర్వహిస్తున్నది.

*ఈ నిర్మాణం పూర్తయితే కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర నష్టం వాటిల్లనున్నది. రాయలసీమ ఎత్తిపోతలపై ముందుకుపోవద్దని అటు కేంద్ర జల్‌శక్తిశాఖ, ఇటు ఎన్జీటీ ఆదేశించింది. వాటిని బేఖాతరు చేస్తూ ఏపీ కొత్త కయ్యానికి కాలు దువ్వుతున్నది.*

### దొడ్డిదారిన రాయలసీమ లిఫ్ట్ నిర్మాణం
### నెలరోజులుగా ఫ్లడ్‌లైట్ల వెలుగులో పనులు

- గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణం ముమ్మరం
- పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ విస్తరణ కూడా..
- తెలంగాణలో ఎన్నికలే అదనుగా తంపులాటకు..
- మరోవైపు సాగర్ డ్యామ్ కుడికాలువ ఆక్రమణ
- ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఆధీనంలోనే లెఫ్ట్ కెనాల్

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): ఎన్నికల హడావుడి, కొత్త ప్రభుత్వం ఏర్పాటు తదితర అంశాల్లో తెలంగాణ నిమగ్నమై ఉండగా, ఏపీ ప్రభుత్వం ఇదే అదనుగా అక్రమాలకు తెగబడుతున్నది. పోలింగ్‌కు ముందురోజే ఒకవైపు నాగార్జునసాగర్ డ్యామ్‌ను సాయుధబలగాలతో ఆక్రమించుకొన్న విషయం తెలిసిందే. అదీగాక మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ విస్తరణ పనులను ముమ్మరంగా > 2వ పేజీలో

# కమ్ముకొస్తున్న కరోనా!

### ఒక్కరోజే ఐదుగురు మృతి

- కలవరపెడుతున్న జేఎన్.1 వేరియంట్
- దేశవ్యాప్తంగా పెరుగుతున్న కేసులు
- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం
- కర్ణాటకలో 60 ఏండ్లు పైబడిన వారు మాస్క్ ధరించడం తప్పనిసరి



న్యూఢిల్లీ, డిసెంబర్ 18: దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ బుసలు కొడుతున్నది. కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదుకాగా, ఐదుగురు మృతిచెందినట్టు సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు మృత్యువాతపడినట్టు తెలిపింది. కేరళలో కొత్త వేరియంట్ జేఎన్.1 బయటపడిన నేపథ్యంలో తాజా పరిణామాలు కలవరపెడుతున్నాయి. కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కేరళలో కొత్త వేరియంట్ నేపథ్యంలో పొరుగు రాష్ట్రం కర్ణాటక ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. 60 ఏండ్ల పైబడిన వారు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచించింది.

**రాష్ట్రాలు, యూటీలకు కేంద్రం లేఖ**

కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, యూటీలకు సోమవారం లేఖ రాసింది. కేసుల పెరుగుదల, జేఎన్.1 వేరియంట్ గుర్తించిన నేపథ్యంలో అలర్ట్‌గా ఉండాలని సూచించింది. అన్ని జిల్లాల్లో తగిన స్థాయిలో కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని స్పష్టం చేసింది. ఆర్టీపీసీఆర్ టెస్టులను పెంచాల్సిన అవసరం ఉన్నదని, అదేవిధంగా కొత్త వేరియంట్లను సకాలంలో గుర్తించేందుకు పాజిటివ్ శాంపిళ్లను సంబంధిత ల్యాబ్‌లకు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపాలని సూచించింది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల > 10వ పేజీలో



తమను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం లోక్‌సభ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

# 92 మంది ఎంపీల సస్పెన్షన్

- ఈ పార్లమెంటు సెషన్లో సస్పెన్షన్ల పరంపర
- గతవారం లోక్‌సభలో 14 మందిపై చర్యలు
- సోమవారం ఒక్కరోజే 78 మంది బయటకు
- రాజ్యసభలో 45.. లోక్‌సభలో 33 మంది > 7
- భద్రతావైఫల్య ఘటనపై పట్టువీడని విపక్షం

### ఒకే కుటుంబంలో వరుసగా
# ఆరుగురి హత్య

### స్నేహం ముసుగులో కిరాతకం!



నిందితుడు ప్రశాంత్

- నిజామాబాద్ జిల్లాలో అమానవీయ ఘటన
- ఇంటిపై కన్నేసి ఇంటిల్లిపాదినీ బలిగొన్న స్నేహితుడు
- నవంబర్ 28 నుంచి విడివిడిగా కడతేర్చిన కిరాతకుడు
- కుటుంబంలో ఒక్కొక్కరినీ ఒక్కోచోటకు తీసుకెళ్లి హత్య
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ దివ్యాంగురాలు
- మోసాన్ని కప్పిపుచ్చుకొనేందుకు వరుస హత్యలు
- యువతి మృతి కేసు కూపీ లాగితే కదిలిన డొంక
- జల్సాల మోజులో ఉన్మాదిలా మారిన ప్రశాంత్
- వరుస హత్యలతో ఉలిక్కిపడిన మాక్లూర్ గ్రామం

నిజామాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నిజామాబాద్ జిల్లాలో అమానవీయ ఘటన చోటుచేసుకొన్నది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి హత్య కలకలం రేపుతున్నది. జల్సాలకు అలవాటు పడిన ఓ సైకో తన స్నేహితుడుసహా ఆరుగురిని హత్య చేశాడు. అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు, ఇద్దరు యువతులతో పాటు దంపతులను పొట్టనబెట్టుకున్నాడు. ఈ దారుణ ఘటనతో మాక్లూర్ గ్రామం ఉలిక్కిపడింది. సినీఫక్కీలో జరిగిన ఈ హత్యలు సంచలనంగా మారాయి. హత్య చేసిన నిందితుల్లో ప్రశాంత్ అనే వ్యక్తికి 25 ఏండ్లు కాగా.. మిగిలిన ఇద్దరు మైనర్లుగా పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. ప్రశాంత్.. నవంబర్ 28 నుంచి వరుసగా ఈ హత్యలను ముగ్గురు దుండగులతో కలిసి చేసినట్టు తెలుస్తున్నది. ఆర్థిక లావాదేవీల విషయంలో తలెత్తిన ఘర్షణ మూలంగానే హత్యోదంతం దాకా వచ్చినట్టు తెలుస్తున్నది. స్వగ్రామం వదిలి సుదూరంగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో కుటుంబంతో బతుకుతున్న ప్రసాద్‌తో కుట్రపూరితంగా స్నేహం చేసిన ప్రశాంత్ తాను > 4వ పేజీలో



సోమవారం హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న సీఎం రేవంత్, గవర్నర్ తమిళిసై

# 'ముందస్తు' అడుగులు

### రాష్ట్రంలో మొదలైన లోక్‌సభ ఎన్నికల వేడి



- ఇన్‌చార్జీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ
- షెడ్యూల్ రాకముందే 6 గ్యారెంటీల అమలు
- బీఆర్‌ఎస్‌లో నియోజకవర్గాల వారీ సమీక్షలు
- ఏపీలో సైతం మొదలైన అభ్యర్థుల ఎంపిక > 5
- ఓటర్ల జాబితా పూర్తికి ఈసీ కసరత్తు వేగవంతం

**వెయ్యెకరాల్లో పారిశ్రామికవాడలు: సీఎం** > 5